అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరికలు

మేళ్లచెర్వు : ఎంపీటీసీ మంగమ్మకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

మేళ్లచెర్వు, నవంబర్ 6 : ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నచ్చి బీఆర్ఎస్‌లో పలువురు చేరుతున్నారని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. సోమవారం ఆయన సమక్షంలో మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ సోమిరెడ్డి మంగమ్మావెంకటరెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. ఆమెతో పాటు పలు కుటుంబాల వారు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ కార్యకర్తలు గడపగడపకు పార్టీ మ్యానిఫెస్టోను ప్రచారం చేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గట్టు శ్రీకాంత్‌రెడ్డి, సర్పంచ్ శంకర్‌రెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బోగాల బాలవెంకట్‌రెడ్డి, హుజూర్‌నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముడెం రామలింగారెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపునకు సైనికుల్లా పనిచేయాలి

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ నియోజకవర్గంలో గులాబీ జెండాను మరోసారి ఎగురవేయడానికి నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. సోమవారం ఆయన బీఆర్ఎస్ నాయకుడు గట్టు శ్రీకాంత్ రెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడారు. రానున్న రోజుల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ కోసం కష్టపడి పని చేయాలన్నారు. నియోజకవర్గంలోని గడపగడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించాలన్నారు. పేదల అభ్యున్నతికి పనిచేస్తున్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని పేర్కొన్నారు. నాయకులు సమిష్టిగా కలిసి పార్టీ విజయానికి పునాదులు వేయాలని సూచించారు. అనంతరం ఎన్నికల్లో అనుసరించాల్సి వ్యూహాలపై నాయకులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో పార్టీ పట్టణాధ్యక్షుడు అమర్‌నాథ్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు సురేశ్‌బాబు, ఇరుగు పిచ్చయ్య, బసవయ్య, సత్యనారాయణరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ అన్నెం శౌరిరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ వేములూరి రంగాచారి, అప్పిరెడ్డి, సీనియర్ నాయకులు నర్సింగ్ వెంకటేశ్వర్లు, గొట్టె రామయ్య, కేఎల్ఎన్‌రెడ్డి, దొడ్డ నర్సింహారావు, నగేశ్‌రాథోడ్, నసీర్, మన్సూర్, వేముల శేఖర్‌రెడ్డి, మన్నెం శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి
- కాంగ్రెస్ ఎంపీటీసీ మంగమ్మ బీఆర్ఎస్‌లో చేరిక

విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

హుజూర్‌నగర్ : విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో తనకు పూర్తి స్థాయిలో సహకారం అందించాలని కోరారు. అంతకుముందు విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కేవీఎన్.మూర్తి, చంద్రశేఖర్, డేవిడ్ రాజు పాల్గొన్నారు.

కల్యాణ తంతు జరిపిస్తున్న అర్చకులు

శాస్త్రోక్తంగా నృసింహుడి నిత్య కల్యాణం

మఠంపల్లి, నవంబర్ 6 : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రంలో నిత్య కల్యాణాన్ని అర్చకులు సోమవారం శాస్త్రోక్తంగా జరిపించారు. ముందుగా స్వా, అమ్మవార్లను పంచామృతాలతో అభిషేకించి పట్టువస్త్రాలతో అలంకరించారు. అనంతరం ఆలయ పురవీధుల్లో గరుఢ వాహనంపై ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, ఈఓ నవీన్, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు

ప్రత్యేకాలంకరణలో శంభులింగేశ్వరుడు

మేళ్లచెర్వు, నవంబర్ 6 : స్థానిక స్వయంభూ శంభులింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. వేకువజామున స్వయంభువుడికి పంచామృతాభిషేకాలు, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు, అమ్మవారికి కంకుమ పూజల అనంతరం స్వామిని అర్చకులు కొంకపాక శివవిష్ణువర్ధన్‌శర్మ, ధనుంజయశర్మ పూలతో విశేషంగా అలంకరించారు. ఈ సందర్భంగా దాతల సహకారంతో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బందితో పాటు భక్తులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు హాలియా డిగ్రీ కళాశాల విద్యార్థులు

హాలియా, నవంబర్ 6 : హాలియా ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి తైక్వాండో, బాస్కెట్‌బాల్, కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ పరంగి రవికుమార్ తెలిపారు. సోమవారం విద్యార్థులను అభినందించి మాట్లాడారు. కళాశాలకు చెందిన ఆంగోతు వెంకటేశ్ తైక్వాండో 80 కేజీల విభాగంలో, పల్లవోలు రాకేశ్ బాస్కెల్‌బాల్ విభాగంలో, దుగ్యాల సందీప్, పేర్ల మధు, గోపిశెట్టి వేణుగోపాల్, ధనావత్ అఖిల్ కబడ్డీ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఆటలో కాకినాడలో జరిగే సౌత్‌జోన్ పురుషుల కబడ్డీ పోటీలకు అర్హత సాధించారు. విద్యార్థులను అభినందించిన వారిలో వైస్ ప్రిన్సిపాల్ యాదయ్య, అధ్యాపకులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★Iconic Infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవేలలో. 9154102338.
NT-320528

WANTED
★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

WANTED
★రక్షణ సెక్యూరిటీ ఫోర్స్ నల్గొండలో షాపింగ్ మాల్స్ కొరకు పని చేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్ మురియు సెక్యూరిటీ సిబ్బంది మరియు వాలెట్ పార్కింగ్ డ్రైవర్ అర్జెంటుగా కావలెను. 12 గంటల Duty. సంప్ర: 8500199996, 9866949219
NT-320232

CHANGE OF NAME
★I, SRILATHA DANDAM, R/o. H.No. 4-125, Mahadevpur, Bibi Nagar, Yadadri Bhuvanagiri-508 126. Changed My Name as "SRILATHA DANDEM".
NT-320773

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్గొండ.
నల్గొండ : 9182777626 | నల్గొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | హుజూర్‌నగర్ : 9182777638

ఎమ్మెల్యే సైదిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

నేరేడుచర్ల : ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

పాలకవీడు : సజ్జాపురం గ్రామంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

- నియోజకవర్గవ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

నేరేడుచర్ల, నవంబర్ 6 : ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించి హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధికి అండగా నిలవాలని బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు కొణతం సత్యనారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి కోరారు. బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ నేరేడుచర్ల మున్సిపాలిటీలోని శివాజీనగర్‌లో సోమవారం ఇంటింటి ప్రచారం చేశారు. ప్రతిపక్ష పార్టీల మాయమాటలు నమ్మకుండా రాష్ట్రంలో, నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. నిరంతరం ప్రజల మధ్యే ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించే సైదిరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అందుకు బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు, 9వ వార్డు కౌన్సిలర్ లలితాభరత్, గ్రంథాలయ చైర్మన్ గుర్రం మార్కండేయ, నాయకులు ఇంజమూరి రాములు, వజ్రపు శేఖర్, సోమిరెడ్డి, నారాయణ, శ్రీను, చంద్రయ్య, వెంకన్న, మల్లయ్య, నగేశ్, సైదులు, పుష్ప, సైదా, జానీ పాల్గొన్నారు.

గరిడేపల్లి : ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని గెలిపించాలని కోరుతూ మండలంలోని గారకుంట తండా, వెంకట్రామాపురం, పరెడ్డిగూడెం గ్రామాల్లో బీఆర్ఎస్ మండల కమిటీ నాయకులు సోమవారం ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోలోని అంశాలను వివరించారు. ఈ సందర్భంగా పార్టీ మండలాధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్ మాట్లాడుతూ కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ఇంత మంచి పాలన మళ్లీ అందాలంటే బీఆర్ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గుత్తికొండ వెంకటరమణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంభిరెడ్డి, ముచ్చపోతుల కృష్ణ, కుక్కునూరి అంజయ్య, బోధ సైదిరెడ్డి, బొల్లగాని సైదులు, పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మఠంపల్లి : రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో అభివృద్ధి ప్రగతిపథంలో నడుస్తున్నందున ప్రజలందరూ మరోసారి ఆశీర్వదించి బీఆర్ఎస్‌ను గెలిపించాలని యాతవాకిళ్ల సర్పంచ్ కోలాహలం లక్ష్మీనరసింహరాజు అన్నారు. యాతవాకిళ్ల గ్రామంలో సోమవారం ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి ప్రచారం చేశారు. ప్రతిఒక్కరూ కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే సైదిరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కోలాహలం కృష్ణంరాజు, బైరి పెద్ద నాగయ్య, డాక్టర్ ప్రకాశ్ బైరి చిన్న శ్రీను, డాక్టర్ కాశయ్య, బుడిగ నాగులు, బుడిగ నారాయణ, పులి లచ్చయ్య, బుడిగ వెంకటేశ్, బుడిగ నగేశ్, శ్రీరాములు, రాళ్లబండి, నాగరాజు, బైరి నరేశ్ పాల్గొన్నారు.

పాలకవీడు : ఎమ్మెల్యే సైదిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని శూన్యపహాడ్, సజ్జాపురం గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించారు. సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.

మఠంపల్లి : యాతవాకిళ్లలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

గరిడేపల్లి : వెంకట్రామాపురంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు